## యువ విభాగము - దివ్య దర్పణ్ గ్రూపు

## అగస్టు, 2015 మాసమునకు పురుషార్థం పాయింట్లు

**<u>అగస్టు మాసమునకు చార్టు :</u>**

**లక్ష్యము** – నిర్భయులుగా అవ్వడము.

ఆత్మలైన మనము దేహభానములోకి వచ్చినప్పటి నుండి స్వయాన్ని సురక్షితంగా లేనివారిగా అనుభవం చేస్తూ వచ్చాము. దీనితోనే భయం జన్మించింది. దేహము, దేహపు సంబంధాలు, దేహపు సౌకర్యాల కోసం సాధనాలు మరియు వైభవాలు – ఈ నశ్వరమైన వస్తువులన్నీ పోగొట్టుకుంటాము అనే, లభించవు అనే, దూరమవుతాయనే, నష్టమవుతాయనే, ఉండవు అనే భయము ఆత్మను నిత్యం భయపెడుతుంది. ఒకవేళ సాక్షిగా అయ్యి చూస్తే, మేము ఏదైతే చేస్తున్నామో అదంతా భయం యొక్క స్థితిలోనే చేస్తున్నాము అని అర్థమవుతుంది. కామము, క్రోధము, లోభము, మోహము, అహంకారము, ఈర్ష్య, ద్వేషము మొదలైనవాటి పునాది కూడా భయమే. భయానికి కారణం ఏమిటంటే ఆత్మ యొక్క సత్య స్వరూపపు పరిచయం ఉన్నది కానీ మేము ఎంతటి శ్రేష్ఠమైన, శుద్ధమైన, మహాన్ ఆత్మలం అన్న అనుభూతి లేదు. నిర్భయ మరియు వైరము లేని ప్రేమ సాగరుడైన బాబా మనల్ని భయపడనివారిగా తయారుచేస్తున్నారు.

మరి రండి, మనం మన సత్య స్వరూపాన్ని అనుభవం చేద్దాము మరియు పరమాత్మునితో సర్వ సంబంధాల అనుభూతితో భయం నుండి ముక్తులుగా అవుదాము.

**<u>విధి:</u>**

| **వారము** | **దివ్య దర్పణ్ యొక్క అభ్యాసము** |
|---|---|
| మొదటి | ఆత్మ సత్య స్వరూపం యొక్క అభ్యాసము |
| రెండవ | పరమాత్మునితో స్నేహపూర్ణమైన సంబంధము |
| మూడవ | డ్రామా యొక్క సత్య జ్ఞానపు పట్టాలపై బుద్ధిని నడిపించడము |
| నాల్గవ | మనసా, వాచా, కర్మణాలో సత్యత మరియు స్వచ్ఛతతో వ్యవహరించడము |

ప్రతి వారంలో పురుషార్థానికి ఏ లక్ష్యమైతే ఇవ్వబడిందో, దానిపై రోజంతా అటెన్షన్ ఉంచాలి మరియు రాత్రి పడుకునే ముందు, జరిగిన అనుభవాన్ని కనీసం 10 లైన్లలో డైరీలో వ్రాయండి.

❖ **ఫ్రేమ్‌బుక్‌లో పైన నాలుగు వరుసలలో ఈ క్రింద ఇచ్చిన పాయింట్లను వ్రాసుకుని వాటి పరిణామమును ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు వ్రాసుకోవాలి:**

1. గుడ్‌మార్నింగ్ – 3.30
2. అమృతవేళ – 3.30 నుండి 4.45వరకు, బాబా గదిలో
3. వ్యాయామం/ఉదయపు నడక – చేసాను
4. ట్రాఫిక్ కంట్రోల్ – 5
5. మురళి క్లాసు – క్లాసులో విన్నాను
6. అవ్యక్త మురళి చదివానా – చదివాను
7. స్వమాన స్మృతి – చాలా బాగుంది
8. సాయం సంధ్యా యోగము – చేసాను
9. నిర్భయత – 50%
10. గుడ్ నైట్ – రా॥ 9.30

❖ ఈ మాసము మనం విశేషంగా క్రింద ఇచ్చిన ఈ రెండు మర్యాదల కంకణాన్ని ధరిద్దాము:

1. నేను మనసాలో కూడా అసత్యాన్ని ప్రయోగించను.
2. ప్రతి కార్యమును సమయానికి చేస్తాను.

- **అభ్యాసము:** ప్రతి వారానికి ఇవ్వబడిన వేర్వేరు అభ్యాసాలను ట్రాఫిక్ కంట్రోల్ సమయంలో చెయ్యాలి.

- దివ్య దర్పణ్‌లోని విశేష అభ్యాసంతో పాటు ఫ్రేమ్ బుక్‌లో ఈనాటి మురళి తర్వాత కనీసం 21 సార్లు ఈనాటి స్వమానాన్ని వ్రాయాలి లేక దాని గురించి చింతన చేసి 10 పాయింట్లు వ్రాయాలి, దానికి సంబంధించి ఏదైనా అనుభవం ఉంటే దానిని తప్పక వ్రాయాలి.

❖ **స్వమానము**

1. నేను ఆత్మను శుద్ధ స్వరూపాన్ని.
2. నేను ఆత్మను ప్రేమ స్వరూపాన్ని.
3. నేను ఆత్మను శాంతి స్వరూపాన్ని.
4. నేను ఆత్మను వైరము లేనివాడిని.
5. నేను ఆత్మను పరమ పవిత్రుడిని.
6. నేను ఆత్మను మెరిసే దివ్య నక్షత్రాన్ని.
7. నేను ఆత్మను మాస్టర్ సర్వశక్తివంతుడిని.
8. ఆత్మనైన నా తండ్రి స్వయంగా పరమాత్ముడు.
9. ఆత్మనైన నా సహచరుడు స్వయంగా భగవంతుడు.
10. ఆత్మనైన నేను స్వయంగా భగవంతుని విద్యార్థిని.
11. ఆత్మనైన నా సద్గురువు స్వయంగా భగవంతుడు.
12. నేను ఆత్మను రాముడి యొక్క సత్యమైన సీతను.
13. నేను ఆత్మను పరమాత్మ దీపముపై బలిహారమయ్యేవాడిని.
14. నేను ఆత్మను శివుడైన ప్రియతముడికి ప్రేయసిని .
15. నేను ఆత్మను హీరో పాత్రధారిని.
16. నేను ఆత్మను డ్రామా రహస్యాన్ని తెలుసుకుని రాజీగా ఉండేవాడిని.
17. ఆత్మనైన నా కొరకు డ్రామాలోని ప్రతి దృశ్యము కళ్యాణకారియే.
18. నేను ఆత్మను కొత్తేమీ కాదు అనే పాఠాన్ని పక్కా చేసుకుని నిశ్చింతగా ఉండేవాడిని.
19. నేను సాక్షీదృష్టా ఆత్మను.
20. నేను ఆత్మను ఆల్‌రౌండ్ పాత్రధారిని.
21. నేను ఆత్మను స్వయంగా భగవంతునితో పాటు పాత్రను అభినయించేవాడిని.
22. నేను ఆత్మను నిర్భయుడిని.
23. నేను ఆత్మను సత్యాన్ని తెలుసుకుని నాట్యం చేసేవాడిని.
24. నేను ఆత్మను సత్యయుగ స్థాపనకు నిమిత్తుడను .
25. నేను ఆత్మను సత్యఖండానికి యజమానిగా అయ్యేవాడిని.
26. నేను ఆత్మను సభ్యతాపూర్వకంగా సత్యం చెప్పేవాడిని.
27. ఆత్మనైన నా సత్యం యొక్క నావ ఎప్పుడూ మునగజాలదు.
28. ఆత్మనైన నా చార్ట్ క్లీన్ మరియు క్లియర్‌గా ఉంది.
29. నేను ఆత్మను సత్యత శక్తితో హృదయసింహాసనాధికారిని.
30. నేను ఆత్మను సత్యమైన తండ్రి యొక్క సత్యమైన సంతానాన్ని.
31. నేను ఆత్మను సత్ చిత్ ఆనంద స్వరూపుడిని.

❖ ప్రతి మాసములోని ప్రథమ వారంలో ఈ క్రింద ఇచ్చిన పోస్ట్‌కార్డును వ్రాసి మహదేవనగర్, యువ విభాగ కార్యాలయానికి పంపగలరు. ఒకవేళ మీరు మర్యాదా పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకుంటే పోస్ట్‌కార్డుపై తప్పక వ్రాసి పంపండి :-

పేరు:____________ సెంటరు పేరు:__________ DiDarNo:________

| | |
|---|---|
| గుడ్ మార్నింగ్ - 90% | అమృతవేళ-75% |
| వ్యాయామము/ఉదయపు నడక - 80% | ట్రాఫిక్ కంట్రోల్ - 90% |
| మురళి క్లాసు - 90% | సాయం సంధ్యా యోగము - 80% |
| స్వమాన స్మృతి - 75% | అవ్యక్త మురళి చదివానా - 80% |
| నిర్భయత - 40% | గుడ్ నైట్ - 95% |

చార్టు - OK లేక ~~OK~~ టీచరు సంతకం

నేను మర్యాద పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకున్నాను.

Phone No: (079) 26444415, 26460944 Email: bkyouthwing@gmail.com Website: www.bkyouth.org